# ప్రకరణ 352 అమలు.. మీడియాపై సెన్సార్‌షిప్

గ్రూప్స్ ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ



## ప్రాథమిక హక్కులు - స్వాతంత్ర్యపు హక్కు

- హక్కుల్లోకెల్లా ముఖ్యమైనది స్వేచ్ఛా హక్కు జస్టిస్ సిక్రి స్వేచ్ఛా హక్కును ''భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిది'' అని అభివర్ణించాడు.
- ఇతరుల స్వేచ్ఛకు భంగం కలుగకుండా ప్రతి వ్యక్తి తనకు నచ్చిన రీతిలో వ్యవహరించుటకు గల అవకాశమే స్వేచ్ఛ'' అని హెర్బర్ట్ స్పెన్సర్ నిర్వచించాడు
- భారత రాజ్యాంగంలో ప్రస్తుతం ఆరు రకాల ప్రాథమిక హక్కులు ఉన్నాయి. దీనిలో ఇప్పుడు స్వాతంత్ర్యపు హక్కు గురించి చూద్దాం..

**స్వాతంత్ర్యపు హక్కు**

- **ప్రకరణ 19:** వివిధ స్వేచ్ఛలు, వాటిపై గల పరిమితులను (హేతుబద్ధమైన కట్టుబాట్లు) గురించి తెలియజేస్తుంది
- 19 నుంచి 22 నిబంధనలు స్వాతంత్ర్యపు హక్కు గురించి తెలుపుతాయి.
- స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం బ్రిటన్‌లో, అమెరికా, ఫ్రాన్స్, భారతదేశంలో అనేక ఉద్యమాలు జరిగిన తర్వాత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయి.
- స్వేచ్ఛా, స్వాతంత్ర్యపు హక్కు ప్రాథమిక హక్కులన్నింటిలోకెల్లా అత్యంత ప్రాథమికమైనదని ఎంపీ పైలీ వర్ణించాడు.
- వ్యక్తిగత స్వేచ్ఛ లేనిదే మనిషి నాగరిక జీవనాన్ని గడపలేడు.
- రాజ్యాంగంలోని 3వ భాగం 19 నుంచి 22 నిబంధనల వరకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కును వివరిస్తుంది.
- స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు భారత పౌరులకు స్వేచ్ఛలను ప్రసాదించే 'పత్రం' లాంటిది.
- కార్యనిర్వాహక వర్గం నుంచి పౌరుల అణచివేతలను కాపాడటానికి ఈ ప్రాథమిక హక్కు ఉపయోగపడుతుంది.

**నోట్:** 19వ ప్రకరణ కింద పేర్కొన్న స్వేచ్ఛలు భారత పౌరులకు మాత్రమే లభిస్తాయి.

**19వ అధికరణ**

- ఇది పౌరులకు స్వేచ్ఛలను కల్పించింది.
- ఇందులో మొదట 7 రకాల స్వేచ్ఛలు ఉండగా, 1978 లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా 19(1ఎఫ్) అధికరణ తొలగించడంతో ప్రస్తుతం 6 స్వేచ్ఛలు ఉన్నాయి.
- **1. 19 (1ఎ) నిబంధన:** వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం

**పరిమితులు:** దేశభద్రత, నైతికత, ఒక నేరానికి పాల్పడేవిధంగా రెచ్చగొట్టడం, ప్రజాభద్రత దృష్ట్యా కొన్ని పరిమితులు విధించవచ్చు.

- 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా విదేశాలతో స్నేహ సంబంధాలు, శాంతి భద్రతలు, నేర ప్రవృత్తిని ప్రోత్సహించడం లాంటి అంశాలపై పరిమితులు
- 1963లో 16వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత సార్వభౌమత్వం, సమగ్రత అనే పరిమితులు చేర్చారు.
- సమాచార హక్కు అనేది భావ వ్యక్తీకరణలో అంతర్భాగం.

**పత్రికా రంగాన్ని ఫోర్త్ ఎస్టేట్‌గా అభివర్ణించినది – ఎర్మండ్ బెర్క్**

- జాతీయ జెండా ఎగురవేయడం భావ ప్రకటనా స్వాతంత్ర్యం కిందకు వస్తుందని 2002లో 'నవీన్ జిందాల్' కేసులో సుప్రీంకోర్టు తెలిపింది.
- ఈ ప్రకరణ భారత రాజ్యాంగంలో ''అత్యంత వికసింపబడిన ప్రకరణ''గా పరిగణించబడుతుంది.

**నోట్ 1:** భారత రాజ్యాంగం పత్రికా స్వాతంత్ర్యంతో పాటు పైన పేర్కొన్న వాటిని ప్రాథమిక హక్కుల జాబితాలో ప్రత్యక్షంగా పేర్కొనలేదు. న్యాయస్థానాలు, సుప్రీంకోర్టులు వివిధ తీర్పుల్లో పై వాటిని భావవ్యక్తీకరణ స్వేచ్ఛలోనే అంతర్భాగంగా పేర్కొన్నాయి.

- అంతర్జాతీయ పత్రికా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఏటా మే 3న నిర్వహించుకుంటారు
- ప్రపంచంలోనే మొట్టమొదటిసారి 'పత్రికా స్వేచ్ఛ విగ్రహాన్ని' (10 అడుగుల ఎత్తు) మహారాష్ట్రలోని లోక్‌మత్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బుటిబోరిలోని ప్రింటింగ్ యూనిట్‌లో ఏర్పాటు చేశారు.

**నోట్ 2:** వాక్, భావ స్వాతంత్ర్యంలో 'మౌనం'గా ఉండే హక్కు కూడా చేరి ఉందని సుప్రీంకోర్టు ''బిజయ్ ఇమాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'' కేసు (1986)లో పేర్కొంది. ఈ కేసును జాతీయగీతం కేసుగా పేర్కొంటారు. ఈ కేసులో సుప్రీంకోర్టు జాతీయగీతం పాడాలని ఏ వ్యక్తిని ఒత్తిడి చేయరాదని పేర్కొంది.

**నోట 3:** ''మేనకా గాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1978)లో సుప్రీంకోర్టు, వాక్, భావ ప్రకటనా స్వాతంత్ర్యపు హక్కుకు భౌగోళిక హద్దులు లేవని, ఒక వ్యక్తి తన అభిప్రాయాలను దేశంలోపల గాని లేక విదేశాల్లో సంచరిస్తున్నప్పుడుగాని వ్యక్తీకరించవచ్చని అభిప్రాయపడింది.

**నోట్ 4:** 19వ ప్రకరణ కింద పొందుపర్చిన హక్కులు ప్రకరణ 352 కింద జాతీయ అత్యవసర పరిస్థితి విధింపబడిన కాలంలో అమలులో ఉండవు. అంతే అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన సమయంలో 19వ ప్రకరణ సస్పెన్షన్‌లో ఉంటుంది. అందుకే అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు మీడియాపై సెన్సార్‌షిప్ విధించడం జరుగుతుంది.

**2. 19 (1బి) నిబంధన:** ఎలాంటి ఆయుధాలు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించుకునే స్వేచ్ఛ

- సిక్కు ప్రజలు కృపాణం ధరించి సభలు, సమావేశాలకు హాజరుకావచ్చు. వీరికి మినహాయింపు ఉంది.

**పరిమితులు:** ప్రజాభద్రత, ప్రజల్లో భయాందోళనలు కలిగించే సమావేశాలు జరపకుండా ప్రభుత్వం ఆంక్షలు విధించవచ్చు.

- అయితే ప్రకరణ 19 (1) బిపై ప్రకరణ 19 (3)లో పేర్కొన్న i. భారతదేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు భంగం కలిగించరాదు. శాంతి భద్రతలకు భంగం కలిగించరాదు అనే హేతుబద్ధమైన కట్టుబాట్లతో, శాంతియుత ప్రదర్శన జరపడం మొదలైనవి దీని కిందకు వస్తాయి.

**నోట్:** సీపీఐ (ఎం) వర్సెస్ భరత్‌కుమార్ కేసు (1998)లో సుప్రీంకోర్టు బంద్, హర్తాళ్ లేదా సార్వత్రిక సమ్మెలకు మధ్య తేడాలను గురించి, ప్రాథమిక హక్కులపై వాటి ప్రభావం గురించి తెలియపర్చింది. ఒక వ్యక్తి లేదా ఒక వర్గం ప్రాథమిక హక్కుల కంటే ప్రజలందరి సామూహిక ప్రాథమిక హక్కులు ఎక్కువని అభిప్రాయపడింది. బంద్‌కు పిలుపునివ్వడం లేదా బంద్ చేయించటం వాక్, భావ ప్రకటన స్వాతంత్ర్య హక్కు పరిధిలోకి రావని, బంద్‌లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెప్పింది.

**నోట్:** రంగరాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసు (2003) సమ్మె హక్కు ప్రాథమిక హక్కు కాదని, ప్రభుత్వ కార్మికులు/ఉద్యోగులు సమ్మెను ప్రాథమిక హక్కుగా వినియోగించరాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

- ఢిల్లీ లాయర్ల సమ్మెను (2012)లో సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించింది
- కెప్టెన్ హరీష్ ఉప్పల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1988)లో సుప్రీంకోర్టు లాయర్లకు సమ్మె చేసే హక్కు లేదని తీర్పునిచ్చింది

## అగ్రికల్చర్ యూనివర్సిటీలో యూజీ కోర్సులు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, పీవీ నరసింహా రావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీలతోపాటు అనుబంధ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి బైపీసీ స్ట్రీమ్‌లో కింది యూజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.

కోర్సులు– సీట్ల సంఖ్య

1. బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్
కోర్సు కాలవ్యవధి: నాలుగేండ్లు
సీట్ల సంఖ్య: 842
2. బీఎస్సీ (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్
కోర్సు కాలవ్యవధి: నాలుగేండ్లు
సీట్ల సంఖ్య: 43
3. బీవీఎస్సీ అండ్ ఏహెచ్
కోర్సు కాలవ్యవధి: ఐదున్నరేండ్లు
సీట్ల సంఖ్య: 184
4. బీఎఫ్ఎస్సీ
కోర్సు కాలవ్యవధి: నాలుగేండ్లు
సీట్ల సంఖ్య: 39
5. బీఎస్సీ (ఆనర్స్) హార్టికల్చర్
కోర్సు కాలవ్యవధి: నాలుగేండ్లు
సీట్ల సంఖ్య: 234

**అర్హతలు:** ఇంటర్ (బైపీసీ)తోపాటు తెలంగాణ ఈఏపీసెట్–2024 ఉత్తీర్ణులై ఉండాలి
**వయస్సు:** బీవీఎస్సీ ఏహెచ్ కోర్సుకు 17– 25 ఏండ్లు, ఇతర కోర్సులకు 17– 22 ఏండ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** టీజీఈఏపీసెట్–2024 ర్యాంక్ ఆధారంగా

**ముఖ్యతేదీలు**

దరఖాస్తు ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఆగస్టు 18
**దరఖాస్తు సవరణ తేదీ:** ఆగస్టు 19
**వెబ్‌సైట్:** https://www.pjtsau.edu.in

## యారో రక్షణ వ్యవస్థ (Arrow System)

- ఇది ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థ
- ఇజ్రాయెల్ చుట్టూ ఉన్న దేశాలు, వాటికి మద్దతుగా ఉన్న ఇరాన్ చేసే గగనతల దాడులను ఎదుర్కొని తమను తాము రక్షించుకోవడం కోసం మూడంచెల గగనతల రక్షణ వ్యవస్థను రూపొందించుకుంది. ఆ మూడంచెలు

1) ఐరన్ డోమ్ 2) డేవిడ్స్ స్లింగ్
3) యారో–3

**ఐరన్ డోమ్**

- 4–70 కి.మీ. దూరం నుంచి దూసుకొచ్చే స్వల్ప శ్రేణి రాకెట్లు, ఆర్టిలరీ షెల్స్‌ను దారిలోనే అడ్డుకొని ధ్వంసం చేసేందుకు ఇజ్రాయెల్ రూపొందించుకున్న వ్యవస్థ ఇది.
- హమాస్ దాడులను నిరోధించడానికి ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ
- దీంట్లో 'టిటెక్షన్ అండ్ రాడార్ ట్రాకింగ్ వ్యవస్థ, బ్యాటిల్ మేనేజ్‌మెంట్ అండ్ వెపన్ కంట్రోల్ వ్యవస్థ, మిస్సైల్ ఫైరింగ్ యూనిట్' ఉంటాయి.
- ఇవి 24 గంటలు అన్ని రకాల వాతావరణాల్లోనూ ఉప్రమత్తంగా ఉంటాయి.
- ఈ వ్యవస్థ సక్సెస్ రేటు 90 శాతం.
- దీనికి మొదట 'గోల్డెన్ డోమ్' అని పేరు పెడదామనుకున్నారు.

**డేవిడ్స్ స్లింగ్**

- బైబిల్ కథల్లో డేవిడ్ అండ్ గోలియత్ కథలో.. మహాకాయుడైన గోలియత్‌ను సాధారణ గొర్రెల కాపరి అయిన డేవిడ్ వడిశెల రాయితో పడగొడతాడు. ఆ కథలో డేవిడ్ వాడిన వడిశెల రాయి స్ఫూర్తితో దీనికి ఈ పేరు పెట్టారు.
- 40–300 కి.మీ. పరిధి నుంచి దూసుకొచ్చే డ్రోన్లు, టాక్టికల్ బాలిస్టిక్ క్షిపణులు, మీడియం టు లాంగ్ రేంజ్ రాకెట్లు, క్రూయిజ్ మిస్సైళ్లను 'స్టన్నర్' అనే ఇంటర్‌సెప్టార్‌తో మార్గమధ్యంలోనే అడ్డుకునే వ్యవస్థ ఇది.
- ఇజ్రాయెల్ దీన్ని లెబనాన్, సిరియా సరిహద్దుకు సమీపంలో మోహరించింది.

**యారో–3**

- ఇరాన్, యెమెన్ ల నుంచి దూసుకొచ్చే దీర్ఘశ్రేణి (లాంగ్ రేంజ్) క్షిపణులను సమర్థంగా నాశనం చేయడానికి అమెరికాతో కలిసి ఇజ్రాయెల్ అభివృద్ధి చేసుకొన్న గగనతల రక్షణ వ్యవస్థ ఇది.
- 'ప్రపంచంలోనే తొలి యాంటీ టాక్టికల్ బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ సిస్టం' అని దీనికి పేరుంది.
- 1000 కి.మీ పైగా దూరం నుంచి వచ్చే బాలిస్టిక్ క్షిపణులను భూ వాతావరణానికి పైనే ఢీ కొట్టే వ్యవస్థ ఇది.
- ఇటీవల ఇరాన్ చేసిన దాడిని ఇజ్రాయెల్ దీని సాయంతోనే కూల్చేసింది. ఇరాన్ ప్రయోగించిన 131 బాలిస్టిక్ క్షిపణుల్లో 124 క్షిపణులను, 170 డ్రోన్లను, 30 క్రూయిజ్ క్షిపణులను యారో వ్యవస్థ కూల్చేసింది.
- ఇవి కాక 'పేట్రియాట్' పేరుతో అమెరికా రూపొందించిన 'రక్షణ వ్యవస్థ'ను కూడా ఇజ్రాయెల్ చాలా కాలంగా వాడుతుంది.
- 1991లో గల్ఫ్ యుద్ధ సమయంలో 'ఇరాక్' ప్రయోగించిన 'స్కడ్ మిస్సైళ్ల'ను అమెరికా ఈ వ్యవస్థ సాయంతో కూల్చివేసింది.

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187



విద్య, ఉద్యోగ సమాచారం

### మారిటైం యూనివర్సిటీలో...

ఇండియన్ మారిటైం యూనివర్సిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 27
- పోస్టులు: అసిస్టెంట్, అసిస్టెంట్ (ఫైనాన్స్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 30
- వెబ్‌సైట్: https://www.imu.edu.in

### సీడాక్‌లో...

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 250
- పోస్టులు: ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, ప్రాజెక్ట్ సపోర్ట్ స్టాఫ్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 16
- వెబ్‌సైట్: https://careers.cdac.in

### పోస్ట్ డిప్లొమా కోర్సులు...

హైదరాబాద్ బాలానగర్‌లోని ఎంఎస్‌ఎంఈ టూల్‌రూం- సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- కోర్సు: పోస్ట్ డిప్లొమా (టూల్ డిజైన్)
- సీట్ల సంఖ్య: 35
- అర్హతలు: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణత
- ఎంపిక: ఎంట్రన్స్ ద్వారా
- ప్రవేశ పరీక్ష తేదీ: ఆగస్టు 19
- వెబ్‌సైట్: https://citdindia.org

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- పోటీ పరీక్షల ప్రత్యేకం: తెలంగాణ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారతదేశంలో ప్రాథమిక హక్కుల రక్షకుడు ఎవరు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ ఎఫైర్స్



150. మతం మొదలైన కారణాలపై విచక్షణ నిషేధం (భారత రాజ్యాంగ 15వ ప్రకరణ) ఒక ప్రాథమిక హక్కు కింది హక్కుల్లో ఏ వర్గీకరణలో ఉంది?
1.మత స్వాతంత్ర్యపు హక్కు
2. పీడన నిరోధక హక్కు
3. సాంస్కృతిక విద్యా హక్కులు
4. సమానత్వపు హక్కు

151. ఒక తప్పునకు రెండుసార్లు శిక్షార్హం కాదు ఎందుకు ?
1. రిపగ్నరిట్ సిద్ధాంతం
2. ద్వంద్వ శిక్ష నిషేధ సిద్ధాంతం
3. గ్రహణ సిద్ధాంతం
4. రెట్రిబ్యూషన్ సిద్ధాంతం

152. 20(2) అధికరణలో రెండుసార్లు శిక్షకు గురిచేయరాదనే సూత్రానికి మూలం?
1. రిపగ్నన్సీ
2. ముందే విడుదల కావడం
3. ముందే శిక్షించడం
4. ఆర్థిక న్యాయం

153. 20(3) అధికరణ ఒప్పుకోని అంశం?
1. బలాత్కార సాక్ష్యం
2. కోర్టు పునఃపరిశీలన
3. రాజ్యనేరాలు
4. రాష్ట్ర బలహీనత

154. 24 గంటల కన్నా అధికంగా పోలీసు కస్టడీలో ఏ కారణంగా ఉండవచ్చు?
1. ముందు జాగ్రత్త
2. సరిహద్దుల్లో నేరాలు
3. ప్రభుత్వం కూల్చడం
4. తెలివైన వాళ్ల నేరాలు

155. ఏది ప్రాథమిక హక్కుగా రద్దు గావించబడినది?
1. పనిహక్కు 2. విద్యాహక్కు
3. ఆస్తి హక్కు 4. సమాచార హక్కు

156. స్త్రీ శిశు సంక్షేమం కోసం ప్రత్యేక నిబంధన వ్యత్యాసం కిందకు రాదని చెప్పే అధికరణ
1.14 2.15
3.15(3) 4.16

157. 'బేగర్'అంటే?
1. ఏమి ఆశించకుండా చేయడం
2. ఏమి ఆశించకుండా బలవంతంగా చేయడం
3. కొంత మొత్తానికి బలవంతంగా చేయడం
4. చట్ట మూలంగా చేయించడం

158. అధికరణ 12 స్టేట్–నిర్వచనం సందిగ్ధం కలది?
1. మున్సిపాలిటీలు
2. విద్యా వ్యవస్థలు
3. పంచాయతీలు 4. కోర్టులు

159. అడి అల్టరం ప్యాటర్న్ అంటే
1. మార్పు చేసుకోవడం
2. వకీలును సంప్రదించడం
3. చెప్పేది వినడం
4. 24 గంటల్లో మేజిస్ట్రేటు ముందు హాజరు పరచడం

160. కో–వారెంటో అంటే
1. ఒకరి అధికారాన్ని ప్రశ్నించడం
2. చట్ట వ్యతిరేక అధికారం
3. చట్ట పరిధిలో గుర్తింపు
4. వాస్తవాన్ని గుర్తించడం

161. సెర్షియోరరీ రిట్ ఉద్దేశం?
1. కోర్టు ముందు రికార్డులు పరిశీలన
2. రాష్ట్రాన్ని నిరోధించడం
3. పరిపాలన నిర్ణయం
4. న్యాయమైన నిర్ణయం

162. ప్రొహిబిషన్– సెర్షియోరరీలో కామన్ అంశం?
1. కోర్టులు/ కోర్టు అధికారులు గల వారిపై ప్రయోగించడం
2. అందరూ సమానం అనే సూత్రం
3. సుప్రీంకోర్టులో మాత్రం వేయాలి
4. జడ్జి విచక్షణాధికారంపై ఆధారపడటం

163. మాండమస్ రిట్ అంటే?
1. ఒక బాడీ 2. ఆర్డర్
3. స్టేట్ 4. సహజ న్యాయం

164. రాజస్థాన్ విశాఖ కేసులో సుప్రీంకోర్టు నిర్ణయాలు?
1. చట్ట వ్యతిరేక నిర్బంధం
2. పోలీసు చిత్ర హింసలు
3. షెడ్యూల్డ్ కుల/ తెగల పై అరాచకాలు
4. పనిచేసే స్త్రీలను వేధించడం

165. ఎక్స్‌పోస్టు పాక్టోలా?
1. రిట్రాస్పెక్టివ్
2. భవిష్యత్ చట్టాలు
3. ప్రాస్పెక్టివ్‌లా
4. బిల్లు ప్రవేశపెట్టడం

166. ప్రాథమిక హక్కులు సమానం ఎవరిపై వర్తిసాయి?
1. భారతదేశంలోని ప్రభుత్వాలు
2. కంపెనీలు 3. స్త్రీలు
4. విద్యా సంస్థలు

167. భారత రాజ్యాంగానికి ముందు చేసిన చట్టాలు, రాజ్యాంగంతో విభేదిస్తే రద్దు కాకపోయినా చెల్లుబాటు కావని పేర్కొన్న డాక్ట్రిన్?
1. ఎమినెంట్ డొమైన్
2. పెజర్ 3. ఎక్లిప్స్
4. చట్టపరమైన అధికారం

168. ఏ అధికరణ ప్రకారం చట్టం ద్వారా ప్రాథమిక హక్కులను హరింప చేయరాదు?
1.13(2) 2.13(7)
3.13(2) 4.13(4)

169. రాజ్యాంగానికి ముందు నుంచి ఉన్న చట్టాలు, రాజ్యాంగంతో విభేదిస్తే చెల్లవని తెలిపే అధికరణ?
1. 13(1) 2.13(3)
3. 13(2) 4.13(4)

170. 14 అధికరణ దేనిని నిషేధిస్తుంది?
1. క్లాస్ చట్టాలు 2. రూరల్ చట్టాలు
3. న్యాయమైన చట్టాలు
4. పట్టణ చట్టాలు

171. 16(4–ఎ) అధికరణ దేని కొరకు
1. వికలాంగులకు రిజర్వేషన్
2. స్త్రీల రిజర్వేషన్
3. ఎస్సీ/ ఎస్టీ రిజర్వేషన్
4. ప్రమోషన్ రిజర్వేషన్

172. భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో ప్రాథమిక హక్కులను చొప్పించారు?
1.III 2.II 3.IV 4.I

173. 'భారత భూభాగంలో ఏ వ్యక్తికి చట్ట సమానత్వం గాని రాజ్యం నిరాకరించకూడదు' అని భారత రాజ్యాంగంలో ఏ నిబంధన తెలుపుతుంది?
1.21 2.18 3.14 4.22

174. ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏ సంవత్సరంలో తీసుకొచ్చారు?
1. 2000 2.1998
3. 2004 4. 2002

175. 'కో వారెంటో' అంటే ఏమిటి?
1. బందీ ప్రత్యక్ష 2. అధికార స్వేచ్ఛ
3. పరమాదేశ 4. ఉత్ప్రేషణ

176. పార్లమెంట్ 'అంతర్గత భద్రత సంకరణ చట్టం తీసుకొచ్చినప్పుడు గల భాతర ప్రధాన మంత్రి ఎవరు?
1. ఇందిరా గాంధీ 2. రాజీవ్ గాంధీ
3. వి.పి.సింగ్
4. పీవీ నరసింహారవు

177. ఆస్తిహక్కును ఏ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు?
1. 42 2.40 3.43 4.44

178. భారతదేశంలో ప్రాథమిక హక్కుల రక్షకుడు ఎవరు?
1. రాష్ట్రపతి 2. ప్రధానమంత్రి
3. పార్లమెంట్
4. సుప్రీంకోర్టు, హైకోర్టు

179. ప్రాథమిక హక్కులను అమలు చేయడానికి రిట్స్‌ను జారీ చేసే అధికారం కలిగినది?
1. భారతదేశంలో అన్ని కోర్టులు
2. పార్లమెంటు 3. సుప్రీంకోర్టు
4. రాష్ట్రపతి

180. భారత రాజ్యాంగలోని ప్రాథమిక హక్కుల్లో పొందుపర్చబడినది ఏది?
1. సమానమైన పనికి సమానమైన వేతనం
2. పీడనాన్ని నిరోధించే హక్కు
3. సమానత్వపు హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు

181. జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనతో అవశ్యంగా తాత్కాలిక రద్దుకు గురయ్యేది?
1. ప్రాథమిక హక్కులన్నీ
2. స్వేచ్ఛ హక్కు
3. రాజ్యాంగ పరిహారాల హక్కు
4. ప్రాథమిక విధులు

182. మేనకాగాంధీ కేసులో సుప్రీంకోర్టు తీర్పు దేనికి సబంధించినది?
1. విదేశాల్లో పర్యటించే హక్కు
2. జంతుజాలం పట్ల క్రూరత్వ నివారణ
3. పరిసరాల సంరక్షణ
4. స్త్రీల హక్కులు

183. ప్రాథమిక హక్కును ఎప్పుడు నిషేదించవచ్చు?
1. ఏ సమయంలోనైనా
2. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో
3. పార్లమెంట్ సమావేశకాలంలో
4. ఏదీకాదు

184. వ్యక్తుల అధికార నిర్వహణను సవాలు చేస్తూ హైకోర్టు జారీ చేసే రిట్?
1. కో వారెంటో 2. సెర్షియోరరీ
3. హెబియస్ కార్పస్
4. మాండమస్

185. అస్పృశ్యతను తొలగించినది?
1. అస్పృశ్యత నివారణ చట్టం
2. సాంఘిక లోటు నిర్మూలన చట్టం
3. రాజ్యాంగ చట్టం
4. పౌర హక్కుల చట్టం

186. హామీ ఇవ్వబడిన గోప్యతా హక్కు తెలిపే అధికరణ?
1. 19వ అధికరణ
2. 20వ అధికరణ
3. 21వ అధికరణ
4.22వ అధికరణ

187. పౌరుల ప్రాథమిక హక్కును గురించి తెలిపే మొదటి లిఖిత డాక్యుమెంటు
1. బిల్ ఆఫ్ రైట్స్
2. మాగ్నాకార్టా
3. మానవ హక్కులు
4. తిరుగుబాటు హక్కులు

188. ఆస్తి హక్కు.. ప్రాథమిక హక్కు కాదు అని తెలిపే రాజ్యాంగ సవరణ ?
1. 39వ సవరణ 2. 42వ సవరణ
3. 44వ సవరణ 4. 68వ సవరణ

189. ఏ విధమైన వృత్తినైనా చేసుకొనే హక్కును పరిరక్షించే అధికరణ?
1. అధికరణ 19(1)(c)
2. అధికరణ 19(1)(f)
3. అధికరణ 19(1)(g)
4. అధికరణ 19(1)(a)

190. స్వేచ్ఛగా తిరిగే హక్కును కల్పించే అధికరణ ?
1. అధికరణ 20(1)
2. అధికరణ (19) (1) (డి)
3. అధికరణ 17 4. అధికరణ 24

191. అధికరణ 20(2) దేన్ని నిషేధిస్తుంది?
1. బలవంత వాంగ్మూలం (టెస్టిమోనియల్ కంపల్షన్)
2. స్వయం అభియోగం
3. ద్వంద్వ శిక్ష 4. నిర్బంధించడం

192. మనుషులను వ్యాపార వస్తువులుగా నిషేధించే అధికరణ ?
1. అధికరణ 23 2.అధికరణ 24
3. అధికరణ 21 4. అధికరణ 22

193. అధికరణ 13(3)(ఎ) దేని అర్థం తెలుపుతుంది?
1. న్యాయ వ్యవస్థ 2. రాజ్యాగం
3. సంక్షేమ రాష్ట్రం 4. చట్టం

194. ప్రాథమిక హక్కులు ఎవరికి ప్రతికూలంగా వర్తించవు?
1. ప్రభుత్వ ఉద్యోగులు
2. కేంద్ర ప్రభుత్వం
3. ప్రైవేటు వ్యక్తులు
4. రాష్ట్ర ప్రభుత్వం

195. స్టేట్ ఆఫ్ గుజరాత్ వర్సెస్ శ్రీ అంబికా మిల్స్ కేసులో గ్రహణ సిద్ధాంతం ఎవరికి వర్తించునట్లు చెప్పబడింది?
1. పాత చట్టాలు 2. కొత్త చట్టాలు
3. రాజ్యాంగం ముందు, తదుపరి చట్టాలు
4. విదేశీ చట్టాలు

196. కథి రాణింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ సౌరాష్ట్ర కేసులో ఏమి చెప్పబడినది?
1. మత విషయాలు
2. కుల విభజన
3. తరగతులుగా విభజన
4. కారణబద్ధమైన నిబంధన

197. చట్ట సభలు చేసే చట్టాలు రెగ్యులేషన్స్ చెల్లుబాటు చేసే అధికరణ ?
1. అధికరణ 31(A)
2. అధికరణ 31(B)
3. అధికరణ 31(C)
4. అధికరణ 31(D)

198. ప్రాథమిక హక్కు లేక ఇతర ప్రయోజనం కోసం రిట్ జారీ చేసేవారు?
1. హైకోర్టు 2. సుప్రీంకోర్టు
3. ప్రత్యేక న్యాయస్థానం
4. సెషన్స్ కోర్టు

199. రాజ్యాంగంలో విద్యా హక్కును ప్రాథమిక హక్కుగా మార్చిన సవరణ?
1. 84వ సవరణ 2. 85వ సవరణ
3. 86 వ సవరణ 4. 87వ సవరణ

200. మైనారిటీ విద్యా సంస్థల విషయంలో సుప్రీంకోర్టులో చర్చించిన కేసు?
1. మోహిని జైన్ కేసు
2. టి.ఎమ్.ఎ.పాయ్ ఫౌండేషన్స్ కేసు
3. ఉన్ని కృష్ణన్ కేసు
4. సునిత్ బత్ర కేసు

**Answers**

150–4, 151–2, 152–3, 153–1, 154–1, 155–3, 156–3, 157–2, 158–4, 159–3, 160–1, 161–4, 162–1, 163–2, 164–4, 165–4, 166–1, 167–3, 168–1, 169–1, 170–1, 171–4, 172–1, 173–3, 174–4, 175–2, 176–1, 177–4, 178–4, 179–3, 180–1, 181–2, 182–4, 183–2, 184–1, 185–2, 186–3, 187–2, 188–3, 189–3, 190–2, 191–3, 192–1, 193–4, 194–3, 195–3, 196–4, 197–2, 198–1, 199–3, 200–2